రోజుకు ముప్పావలా ఆదాయంలేని
ఈ పేదదేశంలో ప్రజాప్రతినిధుల

# పార్లమెంటు ఆడంబరాలు

## నిరుపేదకు ఆటంకాలనేకం - దోచుకునే ప్రవృత్తిగలవారికి ఆధారాలెక్కువ!

వచ్చేవి ఎన్నికలు. అందువలన ప్రాజ్ఞులైనవారికి భీతికలిగింది. పోటా పోటీలు లేనట్టయితే దేశంలో కోర్కెల సాధనకై యిన్ని విధ్వంసకచర్యలు జరిగి నవే, ఇక రేపటి పందెంలో యీ వాతా వరణంలో ఆవేశాలు పెరిగిపోయి ఏమేమి కల్లోలాలు జరగబోతవో అని వారు లోలోన వ్యథ చెందినట్లున్నారు.

పందెంలోవుండే కోడిపుంజులకు చెబితే ఎంత ప్రయోజనమో, నేరుగా పార్టీలకు యిచ్చే హితవు అంతే ప్రయోజనకరమని భావించికాబోలు నాన్-పార్టీ పెద్దలను అనేకమందిని వారు చేరదీసి అంతాకలిసి దేశానికొక విజ్ఞప్తిని చేయదలచినారు. బహుశా ఈ పంక్తులందేలోపల అవిజ్ఞప్తి పాఠకుల హస్తగతమై వుంటుంది.

అఖిలభారతస్థాయిలో తామీ విజ్ఞప్తిని చేసేముందుగా ప్రాంతీయంగా, అత్యవసరంగా, తమవంటివారిని కూడదీసి వారి అభిప్రాయాలను తమకు తెలియచేయవలసిందని ఆ ప్రాజ్ఞులు కోరినారు. అటువంటి ఒక నకలో పొల్గొన్నతరువాతి తేలిన అంశాలను విన్నవిస్తున్నాము.

ఎన్నికలు గర్హించదగినవి. కాని ఆ సమయంలో అవలంబించబడే భ్రష్టాచారాలనుబట్టి ఎన్నికలలో పోటీచేసేవారికి ఒక వ్యాధు నాటకాలవారికుండిన వరవతికంటే తక్కువ పరపతి సమాజంలో వర్తించి.

### ఫాలెం... ఫాలెం...

చేతబ్రహ్మరి

* అప్పుమీద ఆదాయం!
* "ప్రతాపరుద్రీయం"లో "హావు" హేళన!

ఎన్నికలంటేనే విశ్వాసం పోయేట్టుంది. దీనికి విరుగుడు?

ప్రజలలో చైతన్యం రావలెను. అది వచ్చేట్లు చేయవలెను; ఇందుకై 'వోటర్స్ కౌన్సిల్' ప్రయోగం జరగవలెను. నాన్-పార్టీ బుద్ధిమంతులు ప్రజలెటువంటివారికి వోటు చేయవలెనో అందులో చెబుతారు. దానితో పార్టీల ప్రక్షాళన జరుగుతుంది. పార్టీల పరస్పర వ్యవహారంలోనూ మార్పు వస్తుంది.

జాతీయ ప్రభుత్వం కావాలనే కోర్కె ప్రబలంగా చర్చలో వెల్లడియైనది. ఎన్నికల ఫలితం, ఆ నాటి జాతీయపరిస్థితి—ఈ రెంటిపై జాతీయ ప్రభుత్వభాగ్యం ఏర్పడి వుంటుంది.

' ' '

ఈ సందర్భంలో జనకాంగ్రెస్‌పుట్టుక గమనించదగినది. వ్యవసాయాభివృద్ధికి సహకార, సమష్టి, జాయింట్ స్టాక్ కంపెనీ క్షేత్రాలను మూటినీ ప్రోత్స హించదలచింది నూత్నసృష్టి. అవును. ఈ విశాలమైన దేశంలో మూడు ప్రయోగాలకు పుష్కలంగా అవకాశంవున్నది.

విదేశీ నీతిలో భారత జాతీయ శ్రేయస్సుకు అనుగుణమైన పంథాను యీ పక్షం అవలంబిస్తుందట. ఇది యెంతైనా అవసరం.

పై రెండు ముఖ్యాంశాలనుబట్టి యీ పక్షం (లేక యిటువంటి పక్షం) దేశంలో ఆదరణను పొందవలసియున్నది.

కాని హుమాయూన్ కబీరువంటివాడు దీని స్థాపనాచార్యులలో ఒకడు కావడం సంతోషదాయకంగాదు. దాగ్గా అభ్యుదయ పంథాను వ్యతిరేకించి, అవలికి పోవలసి వచ్చినవాడు కబీర్. దేశానికి అవసరమైన పక్షాన్ని స్థాపనచేస్తూ, ఇటువంటివారికి అందులో ప్రధానస్థానం లభించడం శుభారంభం కాదేమో?

—కొరవ 11 వ పేజీలో

### లోకసంచారి

## రొడిషియా-బ్రిటన్ గొడవలు - వీత్‌నాం రంగంలో రగడలు

రొడిషియా సమస్య ఇంకా దీర్ఘమవు తూనేవున్నది. విల్సన్ సాయాన్ని స్మిత్ అందుకోలేక పోయాడు. కాని పూర్తిగా తిరస్కరించ లేకున్నాడు.

స్మిత్ ప్రభుత్వం వంటిదృశ్యం ఆఫ్రికాలో అతిరిదృశ్యం. నల్లవారి అనైక్యత మూలాన ఇంతమాత్రమైనా స్మిత్ చర్య వంటి కార్యం సహించనైనది.

తీలగా ఈ సంగతి స్మిత్ మానసంలో ప్రవేశించినట్లున్నది. ఇంకొక కమీషన్ నియామకమైతే, దాని తీర్మానానికి తాను కట్టుబడి వుండెదనని అతడివ్వడు చేసిన ప్రతిపాదన అందువల్లనే జరిగి వుంటుంది.

ఇంతకథ జరిగిన తరువాత జరానలో ఆంక్షల తీర్మానం బ్రిటన్‌ద్వారా రొడిషియా మీద రాకపోతే ఆసీమలోని తెల్ల అల్ప సంఖ్యాకుల పెత్తనాన్ని రక్షించడానికి బ్రిటన్ ప్రభుత్వమనేది- లేబర్‌గానీ టోరీగానీ - కంకణం కట్టుకున్నదనే నింద తప్పదు.

విల్సన్ ప్రభుత్వం ఆ నిందను భరించగలదా?

ఆంక్షల విషయంలో ఆయిల్ మినహాయిస్తావంటుంది విల్సన్ ప్రభుత్వం. లేకుంటే దక్షిణాఫ్రికాతో వాణిజ్య యుద్ధం వస్తుంది. లక్షల నష్టం ఆంగ్లసీమకు వస్తుంది. తనరాజ్యం యింత బాధను భరించగలదా? అదీ సమస్య.

తనకు దెబ్బతగలకుండా, దక్షిణాఫ్రికా-పోర్చుగల్‌రాజ్యాలు రొడిసియా సీమకు ఆయిల్ సప్లయిలు అందించకుండా అడ్డుకునే వీలుంటే ఆయిల్ ఆంక్షలకు ఆంగ్లేయులు కలిసివస్తారు.

కామన్వెల్త్ రాజ్యాలు రొడిసియాపై ఆంక్షలను ఒక కమిటీద్వారా విచారించినవి; ఆ కమిటీ ఆయిల్ ఆంక్ష అక్కర లేదంటే బాగావుండునని విల్సన్ అభిప్రాయపడి ఆమేరకు శాయశక్తులా ప్రయత్నించాడు. కాని ఫలితం దొరకలేదు.

అసలు ఆయిల్ ఆంక్షవుంటేగాని స్మిత్ రాజ్యం చితకదని అందరికి తెలిసిన విషయం.

విల్సన్ తన రాజీ ప్రతిపాదన దివ్యమైనదని, స్మిత్‌ప్రభుత్వానికి అంతకంటె

—కొరవ 11 వ పేజీలో

చరిత్రకథ

# నెల్లూరు-కంచి కామకోటి 800 ఏళ్లనాటి సంఘటన

కంచికి మనకు వుండే అనుబంధమేమిటోమరి! 'కథ కంచికి మనం యింటికి, అనే నానుడిని మనం చిన్నప్పుడే నేర్చుకొంటాం. కంచి-నెల్లూరుకు చారిత్రకానుబంధంలేకపోలేదు, ఈ డిసెంబరు 11 తేదినాడు కంచి కామకోటిపీఠాధిపతి, పెద్దస్వాములవారు శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతులు నెల్లూరు విచ్చేశారు. అదినం అనూరాధ నక్షత్రం. ఈ సందర్భాన్ని పుర

శ్రీ ఎన్. ఎస్. కృష్ణమూర్తి
ఎం. ఎ. బి. ఎల్.

స్కరించుకొని వొక చారిత్రకాంశాన్ని గూర్చి శ్రీ ఎన్. ఎస్. కృష్ణమూర్తిగారు వ్రాస్తున్నారు. 855 సంవత్సరాలక్రితం నెల్లూరును పరిపాలించిన చోళరాజు 'గండగోపాలుడు' అప్పటి కంచి కామకోటి పీఠాధిపతి అయిన (47 వ గురువు) శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతులు గారికి వొకగ్రామాన్ని దానంచేసి సత్కరించారు. దానికి సంబంధించిన శాసనాన్ని ఆధారం చేసుకొన్నదే యీక్రింది ఆర్టికల్:- సం. జ. రై]

శ్రీ కంచి కామకోటి మఠంలోని కోష్ఠాగారంలో ప్రాచీన తామ్రశాసన మొకటి వుంది. దీనికన్న ప్రాచీనమైనది మరొకటి ఆమఠంలో లేదు. ఈ శాసనాన్ని, మరి కొన్ని శాసనవివరాలనుగూర్చి శ్రీ ఎన్. రమేశన్‌గారు ఆంగ్లంలో వొక పుస్తకము వ్రాసారు. అందులోని వివరాలను స్థూలంగా ఇక్కడ వ్రాస్తున్నాను.

ఇప్పటికి 855 సంవత్సరం పూర్వము, అనగా 17-7-1111. (క్రీ. శ) విక్రమసింహపురం అనే నెల్లూరును-కంచిని కలిపి తెలుగు చోళరాజు 'గండగోపాల' ప్రభువు పరిపాలించేవాడు. ఇతడే తమ్ముసిద్ధి తండ్రియైన శ్రీ గండగోపాలుడు. ఇతడు రాజ్యము నధిష్ఠించినది 1095 వ సంవత్సరంలో.

**శాసనదాత:**

శ్రీ గండగోపాలుడు "అశేషం శాస్త్రజలధిపారగైః పరివారితః; శాస్త్రీముకుశల తేజ్మరః, క్షమా మూర్తః, పరస్తపః, సోయం గండగోపాల చోళ క్ష్మాపతి రాత్మనః. నెల్లూరు నేలిన చోళ మహీపతియైన శ్రీ గండగోపాలుడు దాత.

**దానకాలం**

ఈ ప్రభువు "పట్టాభిషేదనా దూర్ధ్వ వర్షేచనతిషోడశే. ఇతను క్రీ. శ. 1095 న రాజ్యాభిషిక్తుడయ్యాడు. తన 16 న, రాజ్యపాలనా సంవత్సరంలో (Regnal year) శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులకు 'అ. విలాపుర'మనేగ్రామాన్ని దానమిచ్చాడు.

—కొరవ 11 వ పేజీలో



